


సమావేశంలో మాట్లాడుతున్న హిమబాల

## మహిళలపై జరిగే అరాచకాలను అరికట్టాలి

రేపల్లె: దేశంలో రోజు రోజుకు మహిళలపై అరాచకాలు, అత్యాచారాలు పెరిగిపోతున్నాయని, వీటిని అరికట్టేందుకు ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోవటం లేదని హైదరాబాద్‌కు చెందిన డై ఏ థాట్ సంస్థ అధ్యక్షురాలు హిమబాల అన్నారు. మంగళవారం స్థానిక జేఎల్‌బీ మహిళా కళాశాలలో విద్యార్థినిలకు జరిగిన అవగాహన సదస్సులో మాట్లాడారు. విద్యార్థినిలపై జరిగే అరాచకాలను వెంటనే తల్లిదండ్రులకో, గురువులకో తెలియ చేసుకుంటే సమస్య పరిష్కారం అవుతుందని, భయంతో దాచుకుంటే ఇబ్బంది పడే అవకాశం వుందని అన్నారు. ఏ విషయాన్ని అయినా ధైర్యంగా ఎదుర్కొనేలా విద్యార్థులు ఆత్మస్థైర్యంతో ఉండాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ ప్రకాశరావు, జేఎల్‌బీ కళాశాల ప్రిన్సిపాల్ మౌలాఖాన్, ఎస్ఎన్‌బీటీ కళాశాల ప్రిన్సిపాల్ హుస్నే జహాన్ పాల్గొన్నారు.

రేపల్లె ఆంధ్రజ్యోతి 31-7-2013

# సమస్యలను సవాళ్లుగా స్వీకరించాలి

సాక్షి

రేపల్లె రూరల్, న్యూస్‌లైన్

సమాజంలో ఎదురవుతున్న సమస్యలను విద్యార్థులు సవాళ్లుగా స్వీకరించి ధైర్యంగా ముందుకు సాగాలని డీహెచ్‌ఐ తాట్ సంస్థ ప్రతినిధి హిమబాల చెప్పారు. వేజళ్ల శివకృష్ణ-నాగజ్యోతి సహకారంతో మెడికల్ అండ్ కల్చరల్ అసోసియేషన్ ఆఫ్ ఆధ్వర్యంలో మంగళవారం జేఎల్బీ కళాశాలలో ఇంటర్ విద్యార్థినులకు చదువు-ఇతర అంశాలపై నిర్వహించిన వర్క్‌షాపులో ఆమె మాట్లాడారు. ర్యాగింగ్ చేస్తే విద్యార్థినులు ధైర్యంగా వాటిని ఎదుర్కొని సంఘటనలను తల్లిదండ్రులకు, అధ్యాపకులకు తెలియజేయాలని సూచించారు. జేఎల్బీ కళాశాల ప్రిన్సిపాల్ హుస్నే జహాన్, ఎస్ఎన్‌బీటీ కళాశాల ప్రిన్సిపాల్ మౌలాఖాన్, ఎంసీఏ ఉపాధ్యక్షుడు డాక్టర్ వేజళ్ల ప్రకాశరావు, ఎడ్యుకేషన్ కార్యదర్శి ప్రబల సుబ్రహ్మణ్యం, డీహెచ్‌ఐ సంస్థ ప్రతినిధి వల్లిసులోచన, అధ్యాపకులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న డీహెచ్‌ఐ తాట్ సంస్థ ప్రతినిధి హిమబాల